## క్లుప్తంగా

### 11 నుంచి ప్రత్యేక శిక్షణ

ముంచంగిపుట్టు: సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లకు విధులలో నైపుణ్యంపై ఈనెల 11 నుంచి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ తెలిపారు. వాస్తవానికి ఈ నెల 4న శిక్షణ తరగతులు ప్రారంభమైనా తుపానుతో వాయిదా వేశామన్నారు. మరలా ఈ కార్యక్రమం 11 నుంచి 15వ తేదీ వరకు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఆయా సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు వారికి కేటాయించిన రోజుల్లో శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని ఎంపీడీవో కిరణ్‌కుమార్ తెలిపారు.

### సీఐగా బాజీలాల్ బాధ్యతల స్వీకరణ



కొయ్యూరు: సీఐగా ఆర్ఎస్‌కె బాజీలాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాజవొమ్మంగి సీఐగా పనిచేస్తున్న అతనిని కొయ్యూరు బదిలీ చేశారు. ఇక్కడ సీఐగా పనిచేసిన స్వామినాయుడును రాజవొమ్మంగికి బదిలీ చేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం బాజీలాల్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు, పోలీసులకు మధ్య వారధిగా నిలుస్తున్న కమ్యూనిటీ పోలీసింగ్‌ను పటిష్టం చేస్తామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. గంజాయి అక్రమ రవాణాపై దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొయ్యూరు, మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్‌కుమార్ పాల్గొన్నారు.

### బస్సు యాత్రను విజయవంతం చేయండి



ఎంపీపీ బాక ఈశ్వరి

డుంబ్రిగుడ: అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో ఈనెల 13న నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎంపీపీ బాక ఈశ్వరి కోరారు. ఆమె గురువారం మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బస్సు యాత్ర కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు.

### రైతులకు సూచనలు



తడిసిన పంటను పరిశీలిస్తున్న ఏవో ఉమాదేవి

కొయ్యూరు: వర్షంలో తడసిన వరి పనలకు ఐదుశాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేస్తే ధాన్యం పాడవకుండా ఉంటుందని ఏవో ఉమాదేవి గురువారం రైతులకు సూచించారు. మండలంలోని పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలను ఆమె పరిశీలించారు. సుమారు 202 హెక్టార్లలో వరికి నష్టం జరిగినట్టు ఆమె తెలిపారు. వర్షానికి తడిసిన పనల ధాన్యం రంగు మారే అవకాశం ఉందని, అయితే ఐదు శాతం ఉప్పు కలిపిన ద్రావణాన్ని పిచికారీ చేస్తే రంగు మారే అవకాశం ఉండదన్నారు. త్వరలో రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. యంత్రాంగం ఆదేశాలను అనుసరించి రంగుమారిన ధాన్యం కూడా తీసుకుంటామన్నారు. పూర్తిగా పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిస్తామన్నారు.

### వైఎస్సార్ బీమాతో ఆసరా



బీమా సొమ్మును అందజేస్తున్న సర్పంచ్ ఉపేంద్ర, కన్వీనర్ రంజిత్‌కుమార్

అరకులోయ రూరల్: మండలంలో చినలబుడు పంచాయతీకి చెందిన గొల్లోరి గిరిబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు ప్రభుత్వం మంజూరైన వైఎస్సార్ బీమా సొమ్ము రూ.10వేలను సర్పంచ్ బురిడి ఉపేంద్ర, సచివాలయం కన్వీనర్ రంజీత్‌కుమార్‌లు మృతుని కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబీకులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ బీమా బాధిత కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందన్నారు. వీఆర్వో నిర్మల, సచివాలయం వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అధికారి మల్లీశ్వరి, గ్రామ వలంటీర్లు ఉల్లష్, సింహాద్రి, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.



# అతివల ఆర్థికాభివృద్ధికి ఆసరా



- మూడు విడతల్లో చెల్లింపులు
- ఆనందంలో గిరిజన మహిళలు

పేదల అభ్యున్నతికి, ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆసరా పథకం ఎంతో ఆదుకుంటుంది. స్వయం సహాయక సంఘ సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణ సాయాన్ని డ్వాక్వా మహిళలు సద్వినియోగం చేసుకొని కుటుంబ పోషణ సాగిస్తున్నారు. రుణాన్ని విడతల వారీగా అందించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఇప్పటికే మూడు వాయిదాల్లో చెల్లించింది. వైఎస్సార్ ఆసరా పథకం అక్క, చెల్లెమ్మల కుటుంబాలకు అండగా నిలుస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న సాయం ఎంతగానో ఉపయోడపడుతుందని డ్వాక్రా సంఘ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



మారేడుమిల్లిలో సమావేశమైన డ్వాక్రా సభ్యులు



మారేడుమిల్లిలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, డ్వాక్రా సంఘ సభ్యులు

దేవరపల్లిలో 11 సంఘాలకు రూ. 1,24.946

జి.ఎం.వలసలో 11 సంఘాలకు రూ. 1,24.946

పుల్లంగిలో నాలుగు సంఘాలకు రూ. 83.393

మారేడుమిల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల్లో ఒకటైన వైఎస్సార్ ఆసరా పథకం మహిళలకు ఎంతో ఆసరాగా నిలుస్తోంది. మహిళాలే మహారాణులనే నానుడిని నిజం చేస్తూ మహిళాల కోసం ఆసరా పథకం ప్రవేశపెట్టింది. డ్వాక్రా సంఘాల్లో ఉన్న మహిళలకు ఆర్థికంగా సొంత కాళ్లపై నిలబెట్టడమే ధ్యేయంగా ప్రభుత్వం మహిళల కోసం ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద 2019 ఏప్రిల్ వరకు బ్యాంకుల వద్ద పెండింగ్‌లో ఉన్న బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా మాఫీ చేస్తోంది. ఇప్పటికే మూడు దశాల్లో డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసింది.

**టీడీపీ హయాంలో మోసం**

టీడీపీ ప్రభుత్వ హయంలో మహిళ సంఘాలకు తీరని అన్యాయం జరిగింది. 2014 ఎన్నికలకు ముందు డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తానని చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడంతో మహిళలు రుణాలు చెల్లించలేదు. అనంతరం అధికారంలోకి వచ్చాకా హామీ ఊసే ఎత్తలేదు. దీంతో చేసేది లేక మహిళలు చేసిన అప్పుకు వడ్డీతో సహా చెల్లించాల్సిన దుస్థితి తలెత్తింది. అయితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో వైఎస్సార్ ఆసరా ద్వారా రుణాలు అందించి ఆదుకుంటున్నారు.



దేవరపల్లిలో డ్వాక్రా సంఘ సభ్యుల సమావేశం

**పథకం ప్రయోజనాలు**

వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తోంది.

- మైనార్టీలకు చెందిన మహిళకు రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక రుణాలను ఇస్తోంది....
- డ్వాక్రా సంఘ సభ్యులకు రుణాన్ని అందిస్తోంది...

ఈ పథకం ద్వారా మారేడుమిల్లి మండలంలో 12 పంచాయితీల్లో 72 గ్రామాలకు దరఖాస్తు చేసుకున్న సుమారు 234 గ్రామ సంఘాలకు చెందిన 2346 మహిళాలకు ఆర్థిక ఆసరా కల్పించారు. మూడు విడతల్లో ఇప్పటి వరకు సుమారు రూ. కోటి14 లక్షల 44 వేల 250 రుపాయలు ఆర్థిఖ తోడ్పాటు అందింది.

| మండలం: మారేడుమిల్లి | | |
|---|---|---|
| పంచాయతీలు | : | 12 |
| గ్రామాలు | : | 72 |
| జనాభా | : | 19,507 |
| వీవోలు | : | 19 |
| మొత్తం గ్రామ సంఘాలు | : | 234 |
| ఆసరాపథకం పొందుతున్న లబ్ధిదారులు | : | 2.346 |

### జగనన్నకు రుణపడి ఉంటాం



డ్వాక్రా సంఘాల అప్పులను దశల వారీగా మాఫీ చేస్తామని ఇచ్చిన హామీను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి చూపించారు. నాకు మూడు విడతలుగా రూ. 45,000 ఆసరా సోమ్ము అందింది ఈ సోమ్ముతో ఫ్యాన్సీ షాప్ పెట్టకున్నాను. జగనన్నకు రుణ పడి ఉంటాం.

– కాసగానీ భవానీ, మారేడుమిల్లి

### హామీలను నేరవేర్చారు



2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేసి చూపించారు. ఇప్పటికి నాకు మూడు విడతలుగా రూ. 30,000 ఆసరా సోమ్మ అందింది. దీంతో నేను చిన్న కిరాణా షాపు పెట్టుకున్నాను.

– వెంకట సుజాత, మారేడుమిల్లి

### కొనసాగుతున్న సర్వే



అర్హత కలిగిన ప్రతి సంఘాలకు వైఎస్సార్ ఆసరా పథకం వర్తింపజేస్తున్నాం.ఇప్పటికే మూడు విడతలుగా ఆసరా సోమ్మను లబ్ధిదారులకు అందింది. నాలుగో విడత ఆసరా పథకం కోసం ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్నారు. సర్వే నిర్వహించి, అర్హులందరికీ పథకం అందచేస్తాం. – వీరా కిషోర్, ఎంపీడీవో, మారేడుమిల్లి

## తుపాను బాధిత ప్రతీ రైతును ఆదుకుంటాం



సీతంపేటలో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

వీఆర్‌పురం: తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకొంటామని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. ఇటీవల తుపాను ప్రభావంతో మండలంలో సీతంపేటలో పాడైన పంట పొలాలను ఎమ్మెల్యే ధనలక్ష్మి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్షల్లో పెట్టుబడి పెట్టిన రైతులను తుపాను తీవ్రంగా నష్టపరిచిందన్నారు.రైతుల సమస్యలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆదుకొంటామన్నారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ ముత్యాల భవాని , సీఐ డి.రామారావు, తహసీల్దార్ ఎస్.శ్రీధర్, ఏఓ రఘు, మండల పార్టీ కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిషన్ సభ్యుడు బాలు, నాయకులు వెంగళరావు, కాంతారావు, నరేష్, గౌతమ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ

నర్సీపట్నం: ప్రభుత్వ ఐటీఐలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి, ఉద్యోగ శిక్షణ ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసాచారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్ అర్హత కలిగిన వారు సర్టిఫికెట్లు, రెండు ఫొటోలు, జెరాక్స్‌లతో ఈ నెల 12న కళాశాలలో సంప్రదించాలన్నారు. ఎలక్ట్రిషియన్ డొమెస్టిక్ సొల్యూషన్స్, స్ట్రీట్ లైట్స్ ఇన్‌స్టలేషన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్టు వెల్లడించారు. ఈ నెల 13 నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని, వివరాలకు 94918 13637 నంబరును సంప్రదించాల్సిందిగా సూచించారు.

### 11న మృత్యుంజయ హోమం

అనకాపల్లిటౌన్: బట్లపూడి పంచాయతీ రాయుడుపేట సోహం ఆశ్రమంలో ఈనెల 11 న ఉదయం మహా మృత్యుంజయ హోమం నిర్వహిస్తున్నట్టు ఆశ్రమం నిర్వాహకులు రవి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శివలింగానికి ప్రత్యేక పూజలు, హోమాలు, నిర్వహించనున్నట్టు తెలిపారు.

## రైతులకు అండగా ప్రభుత్వం



రైతులతో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

రాజవొమ్మంగి: ప్రభుత్వం సకాలంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వెంటవెంటనే సొమ్ములు చెల్లిస్తుండడంతో ఏజెన్సీలో ధాన్యం కొనుగోలులో దళారుల బెడద తప్పిందని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అన్నారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయం వద్ద సొసైటీ చైర్‌పర్సన్, మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణతో కలసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతు రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం సరైన మద్దతు ధర ప్రకటించిందన్నారు. 75 కిలోల సాధారణ రకం ధాన్యానికి రూ.1,637, గ్రేడ్ ఏ రకానికి రూ.1,652 గా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. తుపాను కారణంగా తడిసిన, రంగు మారిన ధాన్యం ప్రతి గింజ కొనుగోలుకు ప్రభుత్వం ఆదేశించిందన్నారు. రైతులకు అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు. మండలంలో కొమరాపురం, జడ్డంగి, దూసరపాము, రాజవొమ్మంగి, శరభవరం, లబ్బర్తి గ్రామాలలో ఆరు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్టు వ్యవసాయ అధికారి రమేష్‌నాయుడు తెలిపారు. అవసరం మేరకు గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయన్నారు. సొసైటీ చైర్‌పర్సన్ శింగిరెడ్డి రామకృష్ణ, డైరెక్టర్ నాగులాపల్లి కుశరాజు, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు చీడిపల్లి అప్పారావు, మండల అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ, సర్పంచ్‌లు కొంగర మురళీకృష్ణ, చీడి శివ, సవిరెల చంద్రుడు, కో–ఆప్షన్‌మెంబర్ అడపా కామేష్, నాయకులు వెంకటేష్‌రాజు, జాన్‌బాబు, సత్యనారాయణ, రాజుబాబు, దుర్గాప్రసాద్, చంద్రరావు, వీఏఏలు ప్రదీప్, శివ, రామరాజు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టాల పంపిణీ



రాజవొమ్మంగిలో అస్సైన్డ్ భూములకు పట్టాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



రైతులకు భూ హక్కు పట్టాలను అందజేస్తున్న ఎంపీపీ సీతమ్మ, అధికారులు



ఇందుకూరుపేటలో డీ–పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మురళీ

రాజవొమ్మంగి: ఎన్నో ఏళ్లగా పేదల కలలు ఫలించాయని, అస్సైన్డ్ భూములపై ప్రభుత్వం పూర్తి హక్కులు కల్పిస్తు పట్టాలు ఇవ్వడం ఎంతో శుభ పరిణామమని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సొసైటీ చైర్‌పర్సన్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో నిరుపేద గిరిజనులకు పూర్తి హక్కులు కల్పిస్తు ప్రభుత్వం జారీ చేసిన పట్టాలను గిరిజనులకు అందజేశారు. ఈ భూములను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు. తహసీల్దార్ వై.వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 30 మంది రైతులకు 59.28 ఎకరాల అస్సైన్డ్ భూములకు పట్టాల మంజూరు చేసినట్టు తెలిపారు. సర్పంచ్‌లు కొంగర మురళీకృష్ణ, చీడి శివ, దాసరి నాగేశ్వరరావు, తొంటా ఆదిరాజు, సవిరెల చంద్రుడు, కో–ఆప్షన్ మెంబర్ కామేష్, డీటీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని కిలగాడ పంచాయతీ కొత్తులుబయలు గ్రామంలో 58 మంది గిరిజన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న శాశ్వత భూ హక్కు పట్టాలను గురువారం ఎంపీపీ సీతమ్మ, సర్పంచ్ శివశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ భూముల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేకంగా సర్వే చేయించి జగనన్న శాశ్వత భూ హక్కు పట్టాలు అందించడం జరిగిందని, గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగనన్న పాలన అందిస్తున్నారని, అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఆయన ఘనత అని ఆమె అన్నారు.ఆర్ఐ భూపతిపడాల్, వీఆర్‌వో కేశవకుమారి, నాయకుడు జయదేవ్,వార్డు మెంబర్ బోంజుబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: మండలంలోని ఇందుకూరుపేట తహసీల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో 20 మంది గిరిజనులకు 58 ఎకరాల్లో డీ–పట్టాలను ఎంపీపీ కుంజం మురళీ, జెడ్పీటీసీ సభ్యురాలు సిరసం సత్యవేణి అందజేశారు. తహసీల్దార్ సత్యనారాయణ, నాయకులు బాబ్జీ, సత్యనారాయణ, దొర, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు



బకులూరులో సంక్షేమ పథకాల బుక్‌లెట్లుతో గ్రామస్తులు, ఎంపీపీ రమేష్, నాయకులు

కొయ్యూరు: బకులూరులో గురువారం వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పారదర్శకంగా, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏళ్ల తరబడి పోడు భూముల్లో సాగు చేస్తున్న గిరిజనులకు హక్కు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. పోడు భూములపై శాశ్వత హక్కు కల్పించడం హర్షణీయమన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, సచివాలయ కన్వీనర్ సుధాకర్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సర్పంచ్ శ్రీనుబాబు, ఉప సర్పంచ్ కుమారి, మాజీ సర్పంచ్ చిన్నయ్య, నాయకులు దేముడు, తాత, గోవింద్, బుజ్జి వనంబాబు, రమణమూర్తి పాల్గొన్నారు.

జి.మాడుగుల: సింగర్భ గ్రామ సచివాలయంలో గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు పాంగి లక్ష్మి, సర్పంచ్ గంగరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు పాల్గొన్నారు. మండలంంలోని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి వివరాలతో కూడిన బోర్డును వారు ఆవిష్కరించారు. మండల జెసీఎస్ కన్వీనర్ ఎల్.కళ్యాణం, జిల్లా పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామకృష్ణ, సచివాలయ కన్వీనర్ సూర్యప్రకాష్‌నాయుడు, నాయకుడు చిట్టిబాబు, వార్డు సభ్యులు చిట్టాచారి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



సింగర్భ గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీ, సర్పంచ్ గంగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు

# మిచాంగ్‌తో అతలాకుతలం

- పొంగి ప్రవహిస్తున్న గెడ్డలు
- శివారు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- వరదనీటిలో పొలాలు



వాకపల్లిలో వర్షాలకు దెబ్బతిన్న రాజ్‌మా పంటను పరిశీలిస్తున్న రైతులు



గూడెం కొత్తవీధిలో పాడైన పంటను ఏవోతో కలిసి పరిశీలిస్తున్న నాయకుడు లక్ష్మణ్

జి.మాడుగుల: మిచాంగ్ తుపాను ప్రభావంతో గడిచిన నాలుగు రోజులపాటు కురిసిన భారీ వర్షాలకు పంటలు నీట మునిగాయి. వరి, రాజ్‌మా, రాగులు, సామలు తదితర పంటలు దెబ్బతిన్నాయి. చేతికందిన పంట నీటి పాలవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. రాజ్‌మా, చిక్కుళ్ల పంటకు మొలకలు వచ్చాయి. మండలంలోని సొలభం, గడుతూరు పంచాయతీల్లో సొలభం, కుద్దంకి తదితర గ్రామాల్లో ఎస్టీ కమిషన్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు గురువారం పర్యటించారు. తుపానుధాటికి దెబ్బతిన్న పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తుపాను బాధిత రైతులందరికీ ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు పండన్న, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.



వర్షానికి నష్టపోయిన మిర్చి తోటను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

గూడెంకొత్తవీధి: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ పర్యటించారు. తుపాను ముంపులో ఉన్న పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మండలంలోని దామనాపల్లి పంచాయతీ లోరింతాడ, తదితర గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి మధుసూదన్ పర్యటించారు. రైతులతో మాట్లాడి, చేపట్టాల్సిన చర్యలను సూచించారు. సర్పంచ్‌లు రామకృష్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని పురషోత్తపట్టణం గ్రామంలో ఎంపీటీసీ సభ్యుడు గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ బుద్దా ఆదినారాయణ తదితరులు గురువారం పర్యటించారు. వరద నీట మునిగిన మిర్చి, పత్తి తోటలను పరిశీలించారు. బాధితులకు నష్ట పరిహారం అందేలా సమస్యను ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత బాబు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని భరోసా కల్పించారు.పార్టీ జిల్లా కార్యదర్శి దామెర్ల రేవతి, నాయకులు నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

వై.రామవరం: మిచాంగ్ తుపాను ధాటికి వై.రామవరం గ్రామానికి చెందిన బత్తుల యోగేంద్రం అనే గిరిజనుడి పూరిల్లు బుధవారం రాత్రి కుప్పకూలింది. ప్రభుత్వ పరిహారం అందించాలని కోరుతూ తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాసరావుకు బాధితుడు గురువారం వినతిపత్రాన్ని అందించారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, నివేదిక అందజేయాలని సిబ్బందికి ఆదేశించారు.

రాజవొమ్మంగి: మిచాంగ్ తుపాను కారణంగా వరి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని లోదొడ్డి సర్పంచ్, సీపీఎం నాయకుడు ఎల్.రామారావు చెప్పారు. నీట మునిగిన పంటలను అధికారులు పరిశీలించి, నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.

### సాయుధ దళాల పతాక దినోత్సవం

అచ్యుతాపురం(అనకాపల్లి): మండలంలోని పలు విద్యాలయాల్లో గురువారం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర సైనిక్ సెల్ కో కన్వీనర్ హనుమంతరావు పతాక దినోత్సవ ప్రాధాన్యాన్ని వివరించారు. జెండాలు, స్టిక్కర్ల కొనుగోలుతో వచ్చే నిధిని రక్షణ సిబ్బంది సంక్షేమానికి ఉపయోగిస్తారని తెలిపారు.